




# కరపత్రం

SINCE 2014

బుధవారం జూలై 15, 2026 సంపుటి : 2 సంచిక : 273 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో
# విమానాశ్రయాల నిర్మాణం

- ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలి..
- కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ విమానాశ్రయం
- ఆదిలాబాద్‌కు అవసరమైన భూ సేకరణచేపడతాం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**న్యూఢిల్లీ,జూలై14 :** తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్నవరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్య పరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను సీఎం వివరించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయం లోమంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగావరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమైఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతరపరిశ్రమలతోవరంగల్కీలకనగరంగాఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు. ఉత్తరతెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండజిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలోఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగావరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దంపట్టేలా డిజైన్లు ఉండాలనిభావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయంనిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు.

మిగతాద్ది 2 లో



## నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా
# రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు

- ఎర్రవల్లి వద్ద రూ.155 కోట్లతో ఉప కేంద్రం నిర్మాణం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





**మహబూబ్‌నగర్,జూలై14 :** నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర అతిథులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు, మొక్కలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జులేకల్ గ్రామానికి రోడ్డు మార్గంలో చేరుకొని అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు,

మిగతాద్ది 2 లో



# ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్

- నేడు శంకుస్థాపన చేయనున్న సిఎం రేవంత్
- దివిటిపల్లిలో అమర్ రాజా బ్యాటరీ సెంటర్ ప్రారంభోత్సవం

**హైదరాబాద్,జూలై14 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు.

2 లో



# ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి

- ఆస్పత్రుల్లో అభివృద్ధికి కొత్త పాలసీతో ముందుకు వెళ తున్నాం
- ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు
- భద్రాద్రని కొత్తగూడెం జిల్లా ప్రతినిధులతో మంత్రి దామోదర సమీక్ష

## రక్తం చిందిస్తే వానలు పడతాయన్న
# వ్యాఖ్యలు బాధాకరం

» సిఎం రేవంత్ రెడ్డిపై వెంటనే కేసు పెట్టాలి

» డిజిపిని కోరిన బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్



2లో..

**హైదరాబాద్,జూలై14 :** రక్తం చిందిస్తే వానలు బాగా వస్తాయని, పంటలు పండుతాయని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను కోరారు. మన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఏమాత్రం ప్రొఫెషనలిజం మిగిలి ఉన్నా వెంటనే సుమోటోగా స్వీకరించి, రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయమని పోలీసులకు ఆదేశించాలని కోరారు. పరిస్థితి చేయి దాటకముందే నివారించాలని విజ్ఞప్తి చేశారు.కేసు నమోదు చేయడంపై చట్టంలో ఎక్కడా ముఖ్యమంత్రికి మినహాయింపు ఇవ్వలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## సోషల్ మీడియాలో
# ఇందిరమ్మ ఇండ్ల హవా

» హోం టూర్ వీడియోల హల్ చల్

» ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తాం-

» ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి



2లో..

**హైదరాబాద్,జూలై14 :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన రోజు నుంచి గృహ ప్రవేశం వరకు తమ ఆనందాన్ని, అనుభవాలను అనేక మంది లబ్దిదారులు యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తొలిదశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండో దశలో 2.5 లక్షల ఇండ్లు.. మూడో దశ, నాలుగో దశ, ఐదో దశ.. ఇలా ప్రతి పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల రూపంలో సాకారం చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల చిరునవ్వులే మా ప్రభుత్వానికి గొప్ప పురస్కారాలని పేర్కొన్నారు. గతంలో లాగా మభ్య పెట్టే కార్యక్రమంగా కాకుండా పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని, అందుకు వీడియోలే సాక్ష్యమనితెలిపారు.



## ఎల్‌నినో పరిస్థితులకనుగుణంగా
# పంటల ప్రణాళిక

- మెట్ట పంటలకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన

**హైదరాబాద్,జూలై14 :** ఈ రోజు నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసు కున్నారు. ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోందన్నారు. దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, భారత వాతావరణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉన్నందున జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన విధంగా తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే అధిక దిగుబడి పంట రకాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ కొర్ర, సజ్జ, జొన్న వంటి చిరుధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు.

2లో..

# ఊరూరా బిఆర్ఎస్ కుట్రలపై ప్రచారం

» కెసిఆర్ హయంలోనే కూలిన కాళేశ్వరం

» కేంద్ర నిపుణలు సూచనల మేరకు నీటి విడుదల

» మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,జూలై14 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్ఎస్ అని ఆరోపించారు. ఊరూరా తిరిగి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే.. వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజినీర్లు ఇచ్చిన సలహాలను పాటిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలోకి రావాలంటే ఏం చేయాలో నిపుణులు చెబితే వెంటనే అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు.

2 లో

## ఆషాఢ బోనాలకు
# భారీగా ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు
- నగర పోలీస్ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష



**హైదరాబాద్,జూలై14 :** ఆషాడ బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, వైభవంగా నిర్వహించడమే లక్ష్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు.

# అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణసంస్థలు (నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సూచించారు. అందుకు అవసరమైనప్రతిపాదనలుసమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలోనల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వసలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీకె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీకోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీధర్మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలుఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలుకీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకుసహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏవైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర మంత్రులనుకలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయంగా విమర్శలు చేయడం తగదని సీఎం హితవుపలికారు. విమానాశ్రయాలతోనే అనేక దేశాలు అభివృద్ధి చెందాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రాష్ట్రాలు పోటీపడుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడాలేనంతత్వరగా తెలంగాణ ప్రభుత్వం విమానశ్రయానికి అవసరమైన భూ సేకరణ చేసి ఇచ్చి చరిత్రసృష్టించిందని ఆయన అభినందించారు. ఇంత త్వరగా స్పందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. భూ సేకరణ, ఇతర అంశాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ మాదిరేస్పందించాలని కేంద్రం మంత్రి సూచించారు. వరంగల్ సంస్కృతికి అద్దం పట్టేలావిమానాశ్రయ డిజైన్ ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఓ ప్రశ్నకుసమాధానమిచ్చారు.

# రక్తం చిందిస్తే వానలు పడతాయన్న వ్యాఖ్యలు బాధాకరం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలంటే కేవలం అసెంబ్లీ స్పీకర్‌కు మాత్రమే సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇది రాజకీయ కక్షతో చేస్తున్న ఆరోపణ కానే కాదని స్పష్టం చేశారు. రక్తం చిందిస్తే వానలు బాగా వస్తాయి, పంటలు బాగా పండుతాయని ఏకంగా సీఎం సలహా ఇచ్చారని, ఎవరైనా ఆగంతకుడు పంట పొలాల్లో నిద్రిస్తున్న అమాయక రైతులను చంపి షాబాద్ రాజ్‌కుమార్‌లా వీడియోలు తీస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావుపై ఎవర్నై, మిగతా అగ్ర నాయకులపై ఆగంతుకులు చేస్తే పరిస్థితి ఏంటని అడిగారు. ముఖ్యమంత్రే బెల్ట్‌తో కొట్టమన్నారని చెప్పి.. భర్తలు తాగొచ్చి భార్యాపిల్లలను బెల్ట్‌లతో కొడితే, కింది ఉద్యోగులను పై అధికారులు బెల్ట్‌తో కొడితే పరిస్తఇతి ఏంటని ప్రశ్నించారు.దీనిపై ఒకసారి కూల్‌గా ఆలోచించాలని సూచించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకుల మీద పెట్రోల్ పోసి, తాను కూడా పోసుకుంటానని గతంలో గజ్వేల్‌లో నిర్వహించిన ఓ బహిరంగ సభలో కార్యకర్తలను మైనంపల్లి హన్మంతరావు ప్రేరేపించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కనీసం ఆయన మీద కూడా కేసు నమోదు చేయకుండా, పీపీ ఒపీనియన్ తీసుకుని ఇది సివిల్ కేసు అని నాటి సిద్దిపేట పోలీస్ కమిషనర్ చెప్పారని గుర్తుచేశారు. దీన్ని ప్రజలు మరిచిపోయారని అన్నారు. సంగారెడ్డిలో శౌర్య పతాక విజేత ఇన్‌స్పెక్టర్ శివకుమార్ యాదవ్ అంతు చూస్తానన్న జగ్గారెడ్డికి కనీసం నోటీసులు అయినా ఇచ్చారా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. పోస్టింగ్‌లు ఇవాళ ఉంటాయి.. రేపు పోతాయి.. కానీ పోలీసు వ్యవస్థ శాశ్వతమని తెలిపారు. పోలీస్ వ్యవస్థ ప్రతిష్ట గురించి, ప్రజలకు జీవించే హక్కు (ఆర్టికల్ 21) గురించి ఆలోచించాలని డీజీపీకి సూచించారు. మంచి పనులు చేస్తే చరిత్రలో మిగిలిపోతారని, రాజ్యాంగంలోని 311 అధికరణం మిమ్మల్ని కాపాడుతుందని తెలిపారు. అందుకే దయచేసి బీఎస్ఎస్ సెక్షన్ 45ని మళ్లీ చదవాలని కోరారు. దానిపై లీగల్ ఒపీనియన్ తీసుకుని, ముఖ్యమంత్రికి నోటీసులు ఇవ్వాలని సూచించారు. ఆయన వివరణతో సంతృప్తి చెందకపోతే కేసు నమోదు చేయాలన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డీజీపీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. నేరం జరుగుతున్నప్పుడు చూస్తూ ఉన్న ప్రతి ఒక్కరూ నేరస్తులే అని స్పష్టం చేశారు. ఈ రక్తపు భాష ఆగకపోతే రాష్ట్రంలో రక్తపాతం జరిగే ప్రమాదం ఉందని, వేలాది మంది అమాయకులు బలైపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం సహా, రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధికి కొత్త పాలసీని తీసుకొస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఐటీడీఏల పరిధిలో ఉన్న అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో, దశలవారీగా సీటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా దూరాన్ని బట్టి హాస్పిటళ్లను అభివృద్ధి చేస్తామని, అవసరమైన చోట కొత్త సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలను మంజూరు చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా హాస్పిటళ్లలను అప్‌గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సెక్రటేరియట్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనుకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఈ రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సేవలు గణనీయంగా మెరుగయ్యా యన్నారు. జిల్లాలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నారని, హాస్పిటళ్లలో అన్నిరకాల మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్యశాఖ అవేర్‌నెస్ కార్యక్రమాలు కూడా చేపడుతోందన్నారు. కొత్తగూడెం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంత్రిని కోరారు. ఎంసీహెచ్, జీజీహెచ్ నడుమ డిస్టన్స్ ఎక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో ఎంసీహెచ్‌కు ప్రత్యేకంగా ఒక ఇంచార్జ్ సూపరింటెండెంట్‌ను నియమించాలన్నారు. కొంత మంది డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూనంనేని కోరారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్, కొత్తగా 4 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేసినందుకుగానూ ఎమ్మెల్యేలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కమ్యునిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్‌కు అనుబంధంగా అంబులెన్స్‌లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. కొత్తగూడెం జిల్లాల్లోని ఏరియా హాస్పిటల్స్‌లో సీటీ స్కాన్ యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని పీహెచ్‌సీలలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వాటిని అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. టీచింగ్ హాస్పిటల్, జిల్లా హాస్పిటల్, ఏరియా హాస్పిటళ్లు, సీహెచ్‌సీలలో జనరేటర్లు ఇటీవలే ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, తమది అటవీ ప్రాంతం అయినందున వర్షాల సమయంలో పవర్ కట్ సమస్య ఉంటుందని, ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని పీహెచ్‌సీలలోనూ జనరేటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి దామోదర మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవులు, కొండలు, దూర ప్రాంతాలు, రవాణా సమస్యలు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అడ్డంకులు కాకూడదు అన్నారు. ఈ నేపథ్యంలోనే గత నెలలోనే ఐటీడీఏ పీవోలతో సమావేశం నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వర్షాకాలంలో గిరిజన ప్రాంతాల్లో మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. కొత్తగూడెం జిల్లాలోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ మంజూరు చేశామన్నారు. సీహెచ్సీఈలు, ఏరియా హాస్పిటల్స్‌కు అనుబంధంగా అంబులెన్స్‌లను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే 7 డయాలసిస్ సెంటర్లు ఉండగా, కొత్తగా మరో 4 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కేవలం 20 నిమిషాల ప్రయాణంతో పేషెంట్ డయాలసిస్ సెంటర్‌కు చేరుకునేలా డయాలసిస్ నెట్‌వర్క్‌ను విస్తరించామని తెలిపారు. భద్రాచలం, అశ్వరావుపేట, ఎల్లందు సహా ఏజెన్సీ ప్రాంతాల్లోని అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో సీటీ స్కాన్ సేవలను దశలవారీగా అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు కోరినట్టుగా కొత్తగూడెం సహా అటవీ ప్రాంతాల్లో ఉన్న అన్ని పీహెచ్‌సీల్లో జనరేటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పట్వారిగూడెం, అన్నపెరటిపల్లి పీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేస్తామని, గండుగులపల్లిలో కొత్త సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కొమురారం హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, ఎల్లందు హాస్పిటల్‌లో కొత్త ఐసీయూను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బందిలో ఎవరికైనా భద్రాచలం, అశ్వారావుపేట వంటి అటవీ ప్రాంతాల్లో పనిచేసేందుకు ఆసక్తి ఉంటే.. వారికి ఆయా హాస్పిటళ్లలోనే పోస్టింగ్స్ ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి మంత్రి సూచించారు. అదే సమయంలో, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే డాక్టర్లు, సిబ్బంది కఠినంగా వ్యవహరించాలని హెల్త్ సెక్రటరీనిని మంత్రి ఆదేశించారు. కొత్తగూడెం ఎంసీహెచ్‌లో డాక్టర్లు, సిబ్బంది అటెండెన్స్‌ను మానిటర్ చేసేందుకు ఒక డాక్టర్‌ను ప్రత్యేకంగా నియమించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్పిటల్స్‌లో డాక్టర్లు, సిబ్బంది అటెండెన్స్ మానిటరింగ్ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యేలకు మంత్రి వివరించారు. ఎమ్మెల్యేలు రెగ్యులర్‌గా హాస్పిటల్స్‌ను విజిట్ చేయాలని మంత్రి సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కొత్తగూడెం జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. అన్నిరకాల మెడిసిన్, డయాగ్నస్టిక్ కిట్లు, ఐవీ ఫ్లూయిడ్స్, అవసరమైన వైద్య పరికరాలు ప్రతి హాస్పిటల్‌లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు గ్రామ స్థాయిలోనే వైద్య సేవలు అందించాలని సూచించారు. 108, 102 అంబులెన్స్ సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరదల వల్ల రోడ్డు కనె÷-టకెవిటీ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది కాబట్టి, డెలివరీ డేట్ దగ్గర పడిన గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ హాల్స్‌కు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి సూచించారు. హైరిస్క్ గర్భిణుల ఆరోగ్యం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

ఈ బోనాలు.. మొదటి 15 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాఢ బోనాలపై ఆ శాఖ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జూలై 16 నుంచి ఆగస్టు13వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్, రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్స్ భారీగా మోహరిస్తున్నట్లు వివరించారు. భక్తులకు సమాచారం కోసం ఆలయాల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని.. అందుకోసం షీ టీమ్స్‌తో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలుసు దొంగతనాలు, మొబైల్ స్నాచింగ్, జేబుదొంగలపై ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు. గత బోనాల్లో 644 మంది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. బోనాల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, ఘటాల ఊరేగింపులకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని నగర సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.

## ఎల్‌నినో పరిస్థితులకనుగుణంగా
# పంటల ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి

భారత వాతావరణ శాఖ, హైదరాబాద్ సంచాలకురాలుస్టెల్లా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు సాధారణం కంటే 30 నుంచి 35 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. వచ్చే మూడు నెలల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా ఉండటంతో కృష్ణా, గోదావరి నదుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాల శాఖ డైరెక్టర్ జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని వివరించారు. రాబోయే రోజుల్లో నీటి మట్టం మరింత తగ్గే అవకాశం ఉన్నందున వరి, చెరకు వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి . సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, సహకార శాఖ ప్రత్యేక సంచాలకులు రాహుల్ రాజ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ మధుసూదన్ రావు, భూగర్భ జలాల శాఖ సంచాలకులు లక్ష్మణ్, భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సత్యవతి, ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి, భారత నూనెగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సురేష్, మెట్ట పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ కె.వి. రావు, అలాగే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ మహాదేవప్ప పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా రంగాలకు సంబంధించిన నిపుణులు రైతులకు ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే పంటల నిర్వహణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై పలు సూచనలు చేశారు.

# రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు

మొదటి పేజీ తరువాయి

మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల నిధులతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గొర్రెలు, మేకలు

అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా బిఆర్ఎస్ కుట్రలపై ప్రచారం

మొదటి పేజీ తరువాయి

ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరఫున సూచనలు చేస్తున్నామని చెప్పారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్నామ్యాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గతంగా ఎన్ని సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్

మొదటి పేజీ తరువాయి

రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో పర్యటించి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు సీఎం రేవంత్ భూమిపూజ చేయనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమరరాజా సెల్ తయారీ యూనిట్‌ను ప్రారంభించనున్నారు. అలాగే వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల ఉన్నత పాఠశాల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీకి బయలుదేరుతారు. 12:15 గంటలకు ఫ్యూచర్ సిటీలోని అమెజాన్ డేటా సెంటర్ వేదికకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12:15 నుంచి 12:45 గంటల మధ్య అమెజాన్ డేటా సెంటర్‌కు భూమిపూజ చేస్తారు. అనంతరం 12:50 గంటలకు అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లికి పయనమవుతారు. మధ్యాహ్నం 1:15 గంటలకు దివిటిపల్లి చేరుకుని, 1:20 నుంచి 2:20 గంటల మధ్య అమరరాజా సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం, ప్లాంట్ సందర్శన, అనంతరం ప్రసంగం చేయనున్నారు. ధ్యాహ్నం 2:20 గంటలకు దివిటిపల్లి నుంచి వనపర్తి జిల్లా కొత్తకోటకు హెలికాప్టర్‌లో సీఎం రేవంత్ బయలుదేరుతారు. మధ్యాహ్నం 2:40 గంటలకు కొత్తకోటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2:45 నుంచి 3:45 గంటల మధ్య బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం 3:45 గంటలకు కొత్తకోట నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

# ఇంధన భద్రత లక్ష్యంగా జైశంకర్ గల్ఫ్ పర్యటన

భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల గల్ఫ్ ప్రాంతంలోని నాలుగు దేశాలలో జరిపిన పర్యటనలో 'ఇంధన భద్రత' అత్యంత కీలకమైన అంశంగా నిలిచిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో పాటు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలపై కూడా విస్తృత చర్చలు జరిగాయని పేర్కొంది. మంగళవారం ఢిల్లీలో జరిగిన వారంతపు మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ పర్యటనలకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ఈ నెల ప్రారంభంలో విదేశాంగ మంత్రి ఖతార్, కువైట్, బహ్రెయిన్, ఒమన్ దేశాలలో పర్యటించి, ఆయా దేశాల అగ్రనాయకత్వంతో, తన సహచర మంత్రులతో విస్తృతస్థాయి చర్చలు జరిపారని వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో, భారత విదేశాంగ మంత్రి గల్ఫ్ దేశాల పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది..

## మెట్‌పల్లిలో మహారాజ్ అమావాస్య

### మునిసిపల్ చైర్మన్ సందర్భంగా ప్రత్యేక పూజలు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**

మెట్‌పల్లిలో మంగళవారం మహారాజ్ అమావాస్య సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోరుట్ల ప్రాంతంలో జరిగింది.

## ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- అర్హులైన ప్రతి ఓటరు "సర్" ఫారాలు తప్పనిసరిగా సమర్పించాలి
- ఐనవోలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జులై 14**

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, దాని పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ అన్నారు. మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజ్ ఆదేశాల మేరకు ఐనవోలు మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ గౌడ్ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదై ఉండేలా అవసరమైన 'సర్' ఫారాలను నింపి, బిఎల్‌ఏ లకు సమర్పించాలని, ఐనవోలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోహన్ గౌడ్, నాయకులు ప్రజలకు



అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అయినవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హులైన పౌరుడు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందని, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఓటరు నమోదు, మార్పులు, అభ్యంతరాలకు సంబంధించిన



ఫారాల నింపడంలో ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రఘు అన్న, బీఎల్ఏ తాటికాయల ప్రశాంత్, చింత ఏలియా, నాతి మహేష్ తదితరులు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలకు "సర్" ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ, ఫారాలు నింపడంలో సహకరించారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని మోహన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ప్రతిఇంటిలో ఇంకుడుగుంత నిర్మించాలి

### కమీషనర్ శ్రీనివాస్ గౌడ్



**గాజంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**


మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలల్లో ఇంకుడు గుంతల ఆవశ్యకత, భూగర్భ జలాల సంరక్షణ, నీటి పునర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయని కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## నైపుణ్యాలే యువత భవిష్యత్తుకు బలమైన పునాది: డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

- విద్యతో పాటు నైపుణ్యాలే విజయానికి నిజమైన ఆయుధం
- విద్యార్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనతో ముందుకు సాగాలి
- సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జులై 14**

ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం – జూలై 15 సందర్భంగా యువతకు ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో




పాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత తమలోని ప్రతిభను వెలికితీసుకుని సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తక విద్యతో పాటు ఆచరణాత్మక విద్య, జీవిత నైపుణ్యాలు, డిజిటల్ పరిజ్ఞానం, ఆవిష్కరణాత్మక ఆలోచనలు యువతను ప్రపంచ స్థాయి అవకాశాలకు చేరువ చేస్తాయని ఆయన అన్నారు. దేశ అభివృద్ధికి యువతే శక్తి అని, ప్రపంచ పోటీతత్వంలో భారత్‌ను అగ్రస్థానంలో నిలబెట్టే ప్రధాన శక్తి యువత నైపుణ్యాల్లోనే ఉందని" లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా మరింత అవగాహన కల్పించాలని ఆకాంక్షిస్తూ, దేశ యువత అందరికీ మరోసారి ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవ శుభాకాంక్షలు.. తెలియజేశారు.

## హైడ్రా అధికారులు చేస్తున్నకృషి అభినందనీయం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా చంగిచర్ల డివిజన్ లోని జయప్రద కాలనీలో 6300 గజాల స్థలాన్ని హైడ్రా కాపాడడంతో కాలనీ వాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాలనీ వెంచర్ లో వాటర్ ట్యాంక్, టెంపుల్, స్కూల్ లైబ్రరీ, పార్క్, షాపింగ్ కాంప్లెక్స్ ల కొరకు 6300 గజాల స్థలం ఉండడంతో భవిష్యత్తు లో అభివృద్ధి చెందుతుంది అనే ఉద్దేశ్యం తో ఇక్కడ ప్లాట్ లు కొనుగోలు చేయడం జరిగింది. కానీ కొంతమంది అసోసియేషన్ పేరుతో ఈ స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీంతో కాలనీవాసులు హైడ్రాను ఆశ్రయించడం జరిగింది. హైడ్రాను ఆశ్రయించిన వారం రోజుల్లోనే 6300 గజాల కాలనీ స్థలాన్ని కాపాడరని, హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఆమిర్ అలీ ఖాన్

**కరపత్రం ప్రతినిది వరంగల్/జనగాం,జూలై 14**

ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ(ా×=)ప్రక్రియను ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకుని, నిర్దేశిత గడువులోపు తమ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని డైలీ సియాసత్ వార్తా సంపాదకుడు ఆమిర్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు.మంగళవారం జనగాంలో టీపీసీసీ మైనారిటీ విభాగం ఉపాధ్యక్షుడు,ముస్లిం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ ముహమ్మద్ జమాల్ షరీఫ్ నివాసంలో ముస్లిం నాయకులు,మత పెద్దలు,యువత,సామాజిక కార్యకర్తలతో నిర్వహించిన ప్రజా అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమిర్ అలీ ఖాన్‌కు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు.సమావేశంలో ఆమిర్ అలీ ఖాన్



మాట్లాడుతూ,ప్రతి కుటుంబం నుంచి ఒకరు సంబంధిత బీఎల్‌వో(దీూా)ను సంప్రదించి ఎస్ఐఆర్ ఫారం తీసుకుని,సరైన వివరాలతో నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని సూచించారు.ముందుగా 2002 ఓటర్ల జాబితాలో తమ పేరును పరిశీలించుకోవాలని,ఒకవేళ పేరు లేకపోతే అవసరమైన పాత అధికారిక పత్రాలను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ కేవలం ఒక ఫారం కాదని,ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించే కీలక ప్రక్రియ అని పేర్కొన్నారు.ఫారం నింపడంలో సందేహాలు ఉంటే స్థానిక మసీదులు,మత,విద్యా సంస్థలు లేదా బాధ్యతగల వ్యక్తులను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మౌలానా ముఫ్తీ అన్సార్,ముహమ్మద్ ఆరిఫ్,కలీముద్దీన్,ముహమ్మద్ జావేద్ తాజెర్,ఖుర్షీద్,సిరాజ్,హకీముద్దీన్,అబ్దుల్ మనాన్ రజీ,అడ్వకేట్ రాఫే మతీన్,షాబాజ్,సుఫ్యాన్,హనీఫ్,రిషి,లైక్,తయ్యబ్,అబ్బాస్,ఖ ుద్రత్,రెహమాన్,యూసుఫ్,బాబర్,మెహబూబ్,రౌఫ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో అడ్వకేట్ ముహమ్మద్ జమాల్ షరీఫ్ అతిథులకు,ముఖ్యంగా ఆమిర్ అలీ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సరిహద్దుల్లో అమెరికాన్ మాజీ సోల్జర్ అరెస్ట్

**అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా పట్టివేత**
**పొంతన లేని సమాధానాలు చెప్పడంపై అనుమానాలు**

భారత్–నేపాల్ సరిహద్దులో సశస్త్ర సీమా బల్ మరో అమెరికన్‌ను అదుపులోకి తీసుకుంది. అమెరికా డ్రోన్ నిపుణుడు మాథ్యూ వాన్‌డైక్‌ను ఇటీవల మణిపుర్‌లోభారత సైన్యం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న అమెరికా మాజీ సైనికుడిని ఎస్ఎస్‌బి అదుపులోకి తీసుకుంది. అతడిని కాలిఫోర్నియాకు చెందిన జోర్డాన్ బ్రౌన్‌గా గుర్తించారు. సరైన ప్రయాణ పత్రాలు లేకుండా నేపాల్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుండగా అతడిని ఎస్ఎస్‌బి జవాన్ అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. జవాన్ నుంచి తప్పించుకొని పారిపోతుండగా.. స్థానికులు పట్టుకొని భద్రతా సిబ్బందికి అప్పగించారన్నారు. విచారణ సమయంలో బ్రౌన్ పొంతన లేని సమాధానాలు చెప్తున్నాడని అధికారులు తెలిపారు. బ్రౌన్ 2025 నవంబర్‌లో సముద్ర మార్గం ద్వారా భారత్‌లోకి ప్రవేశించి.. అప్పటి నుంచి గోవాలో నివసిస్తున్నట్లు గుర్తించామన్నారు. సరైన పత్రాలు లేకుండా భారత్‌లోకి ప్రవేశించినందుకు ఇమిగ్రేషన్ అధికారులు అతడిపై కేసు నమోదు చేశారు. విచారణలో అతడు బెంగళూరు, లఖ్‌నవూ, గోరఖ్‌పూర్‌లకు వెళ్లినట్లు తేలిందన్నారు. తాను కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుకున్నానని.. ఆరేళ్లపాటు అమెరికా సైన్యంలో పని చేశానని బ్రౌన్ వెల్లడించారు.రెండేళ్ల క్రితం సైన్యం నుంచి వైదొలిగానన్నారు. మూడేళ్ల క్రితం తాను ఇటలీ పర్యటనలో ఉన్న సమయంలో ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక భారతీయ మహిళను కలిశానని.. 2024 అక్టోబర్‌లో ఆమెను వివాహం చేసుకున్నానని తెలిపారు. అనంతరం టూరిస్ట్ వీసాపై థాయ్‌లాండ్ వెళ్లానని.. అక్కడ పాస్‌పోర్టు పోవడంతో తాను సముద్ర మార్గంలో భారత్‌కు వచ్చినట్లు వెల్లడించారు.

## ముందస్తు అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అణచలేరు

- ఏఐఎస్బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్

**కరపత్రం ప్రతినిది వరంగల్, జూలై 14**

రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన"చలో సెక్రటేరియట్"కార్యక్రమానికి వెళ్తున్న ఏఐఎస్బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్‌ను మంగళవారం వరంగల్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు



తరలించారు. ఈ సందర్భంగా హకీమ్ నవీద్ మాట్లాడుతూ,విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని ఆరోపించారు.రాష్ట్రంలో సుమారు రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం నిధుల విడుదలలో కాలయాపన చేస్తోందని విమర్శించారు.ఈ సమస్యపై నిరసన తెలిపేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తున్న"చలో సెక్రటేరియట్"కార్యక్రమానికి వెళ్లకుండా విద్యార్థి నాయకులను అడుగడుగునా అడ్డుకోవడం,ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ హక్కుల కోసం శాంతియుతంగా ఉద్యమాలు చేసే రాజ్యాంగబద్ధమైన హక్కు ఉందని,ఆ హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ముందస్తు అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అణచివేయలేరని స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని,లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హకీమ్ నవీద్ హెచ్చరించారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణపై కలెక్టర్ సత్యశారద అవగాహన

» చింతల్,లెనిన్‌నగర్,రంగసాయిపేటలో ఇంటింటి ప్రచారం మైనారిటీ ఓటర్లకు భరోసా

**కరపత్రం ప్రతినిది వరంగల్,జూలై 14**

ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ(ఎస్ఐఆర్)కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.సత్యశారద మంగళవారం వరంగల్ నగరంలోని చింతల్,లెనిన్‌నగర్,రంగసాయిపేట ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించారు.ఇంటింటికి వెళ్లి ఓటర్లతో మాట్లాడిన కలెక్టర్,ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి



ఒక్కరూ చురుకుగా పాల్గొని బూత్ లెవల్ అధికారులు(బీఎల్ఓలు)కు పూర్తి సహకారం అందించాలని కోరారు.అవసరమైన వివరాలను సకాలంలో సమర్పించి ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు.చింతల్ ప్రాంతంలో మైనారిటీ ఓటర్లు అధికంగా ఉన్న నేపథ్యంలో,వారి ఓటు హక్కు పూర్తిగా భద్రంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ప్రతి అర్హ ఓటరు తన వివరాలను నమోదు చేసుకోవాలని,ఓటరు జాబితాలో సరైన సమాచారం నమోదయ్యేలా సహకరించాలని కోరారు.ఓటరు జాబితా స్వచ్ఛంగా,పారదర్శకంగా రూపొందేందుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్,అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ పర్యటనలో కిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటి జ్వర సర్వే, హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ. అప్పయ్య





- జ్వరాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం –
- 14 ఏళ్ల బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలి

**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 14**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు నిర్వహిస్తున్న ఇంటింటి జ్వర సర్వేను ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక కార్యక్రమంగా భావించి సమర్థవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. మంగళవారం పోచమ్మకుంట పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి జ్వర సర్వేను అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ టి. మదన్‌మోహన్‌రావుతో కలిసి డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. గృహాలను సందర్శించే సమయంలో కుటుంబ సభ్యులకు జ్వరంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలపై ఆరా తీసి, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించడం, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడడం, పరిశుభ్రత పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ భాగస్వాములుగా ఉండాలని డీఎంహెచ్‌ఓ పిలుపునిచ్చారు. నిల్వ నీరు లేకుండా ఎప్పటికప్పుడు పారేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోచమ్మకుంట పట్టణ ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య మహిళా క్లినిక్‌ను సందర్శించి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. మెప్మా రిసోర్స్ పర్సన్లు, ఆరోగ్య సిబ్బంది మహిళలకు క్లినిక్ సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించి, ఎక్కువ మంది సేవలను వినియోగించుకునేలా కృషి చేయాలని సూచించారు.

తదుపరి లష్కర్‌సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న హెచ్‌పీవీ (హెచ్ పి వి) వ్యాక్సినేషన్ శిబిరంను పరిశీలించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా అత్యంత ప్రభావవంతమైనదని పేర్కొంటూ, 14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలిక తప్పనిసరిగా ఈ టీకా తీసుకోవాలని డాక్టర్ అప్పయ్య సూచించారు.

ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రాజా హైదర్ మాట్లాడుతూ.. శిబిరంలో ఈరోజు 30 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ టి. మదన్‌మోహన్‌రావు, వైద్యాధికారులు డాక్టర్ దీప్తి, డాక్టర్ రాజా హైదర్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్‌రెడ్డి, సబ్ యూనిట్ అధికారి ఖాదర్ అబ్బాస్, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 16న శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర

- గొప్ప ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉన్న రథ యాత్రలో భక్తులందరూ పాల్గొనాలి
- ఇస్కాన్ కుకుట్ పల్లి అధ్యక్షులు శ్రీ మహాశృంఘ దాస
- శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర 2026 నిర్వహణ కమిటీ చైర్మన్ అంజనీ కుమార్ అగర్వాల్



**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, జూలై 14**
గొప్ప ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉన్న శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర జులై 16న అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని ఇస్కాన్, కుకుట్ పల్లి అధ్యక్షులు శ్రీ మహాశృంఘ దాస, శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర 2026 నిర్వహణ కమిటీ చైర్మన్ అంజనీ కుమార్ అగర్వాల్ లు ప్రకటించారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర వైదిక సంప్రదాయంలో అత్యంత ప్రాచీనమైన, పవిత్రమైన ఉత్సవాలలో ఒకటని, వెలది సంవత్సరాలుగా నిరంతరంగా జరుపుకుంటున్న ఈ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా 1500 పైగా ఇస్కాన్ దేవాలయాలు మరియు కేంద్రాలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహిస్తూ భక్తి, ఐక్యత, ఆధ్యాత్మిక ఆనందం అనే శాశ్వత సందేశాన్ని కోట్లాది ప్రజలకు చేరవేస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్, కుకుట్ పల్లి లో జులై 16న శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్రను తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ మంగళకరమైన ప్రారంభ పూజ నిర్వహించి, ఈ మహా రథయాత్రను జండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. జగన్నాథ స్వామి, బలభద్రుడు మరియు సుభద్రా దేవిలను అద్భుతంగా అలంకరించిన రథంపై ఊరేగింపుగా తీసుకెళ్తారని, భక్తుల హరినామ సంకీర్తనలు, భక్తి నృత్యాలు, హరిహర నామజపంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో ఈ యాత్ర మధ్యాహ్నం 3.02 నిమిషములకు హైదర్ నగర్, పోచమ్మ, మైసమ్మ ఆలయాలనుండి ప్రారంభమై, రాత్రి 8.00 గంటలకు కుకుట్ పల్లి, హుడా ట్రక్ పార్కింగ్ ప్రాంగణానికి చేరుకుంటుందని అనంతరం మహా ప్రసాద విందు ఏర్పాటు చేయడమైందని చెప్పారు. ప్రధాన ఆకర్షణగా నిలిచే ఈ రథాన్ని లాగడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, రథాన్ని లాగడం వల్ల దైవానికి దగ్గరవుతామని మరియు దైవానుగ్రహం పొందుతామని భక్తులు విశ్వసిస్తారని, కులం, మతం, వర్ణం, ప్రాంతం అనే భేదభావాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి భగవంతుని కరుణ, దయ మరియు ఆశీర్వాదాలు అందించాలనే సంకల్పంతో నిర్వహించే ఈ రథయాత్రలో లక్షల సంఖ్యలలో భక్తులు పాల్గొంటారని తెలిపారు. వ్యక్తులు, కుటుంబాలు, సేవ సంస్థలు మహా ప్రసాద పంపిణి సేవలో పాల్గొని వేలాదిమంది భక్తులకు జగన్నాథ స్వామి కృపను అందించే ఈ దివ్య సేవలో భాగస్వాములు కావాలని శ్రీ మహాశృంఘ దాస, అంజనీ కుమార్ అగర్వాల్ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధులు రంగదేవి, లహరి, అచ్యుత్ ప్రభు, ప్రద్యుమ్న ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అవకాశాలను అంది పుచ్చుకోవాలంటే యువతకు నైపుణ్యాలే కీలకం

- విద్యతో పాటు నైపుణ్యాలే యువతను విజయపథంలో నడిపిస్తాయి
- బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత, చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు

**కరపత్రం ప్రతినిధి /బ్యూరో, జులై 14**
ప్రపంచ అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే యువత విద్యతో పాటు ఆధునిక నైపుణ్యాలను కూడా తప్పనిసరిగా పెంపొందించుకోవాలని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత, చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు అన్నారు. బుధవారం 'ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం" సందర్భంగా బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు యువతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిర్లా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న




ఈ కాలంలో యువత నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ నాలెడ్జ్, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, సృజనాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలు భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలకు కీలకమని పేర్కొన్నారు. పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, ఆచరణాత్మక విద్య, పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణల పట్ల ఆసక్తిని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. చిన్న వయసు నుంచే క్రమశిక్షణ, సమయపాలన, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉత్తమ నాయకులుగా ఎదుగుతారని అన్నారు. భారత్‌ను ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలబెట్టేది యువత ప్రతిభ, నైపుణ్యాలేనని పేర్కొన్న ఆయన, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. 'ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం" యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేలా స్ఫూర్తినివ్వాలని డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆకాంక్షించారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలి

- సిపిఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్ డిమాండ్
- జూలై 15న హైదరాబాదులో జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో తరలిరండి



**కరపత్రం ప్రతినిధి వరంగల్, జూలై 14**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జులై 15న హైదరాబాద్ లో జరిగే నిరుద్యోగుల మహా ధర్నాకు హనుమకొండ జిల్లాలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిపిఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం 31 వ డివిజన్ న్యూ శాయంపేట సుర్జిత్ నగర్ లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి పంచుతూ ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచకపోగా, తమ వయో పరిమితి మించిపోతోందని నోటిఫికేషన్లు విడుదల చేయాలని పోరాటం చేస్తున్న నిరుద్యోగుల ఉద్యమాలను అణచివేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తుంటే మాట దాటవేస్తున్నారని విమర్శించారు. ఖాళీల భర్తీకి ఎటువంటి చర్యలు తీసుకోకుండా, అసత్య ప్రకటనలు,మోసపూరిత హామీలతో నిరుద్యోగులను ఇంకా ఎంత కాలం మోసం చేస్తారని ప్రశ్నించారు.

ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లు రాక సంవత్సరాల తరబడి నిరుద్యోగులు గ్రంధాలయాల చుట్టూ తిరుగుతూ లక్షల రూపాయలను పోటీ పరీక్షల కోసం ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ఇచ్చిన హామీని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని, డీఎస్సీ,గ్రూప్1,2,3,4లతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగులు అందరికీ నెలకు రూ. 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఎలాంటి వివాదాలు, కోర్టు కేసులు లేకుండా వివాదాస్పదమైన జీవోలను తొలగించి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులన్నింటినీ తక్షణమే భర్త చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీ న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే నిరుద్యోగుల మహా ధర్నా కు యువత అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శులు ధర్నా ప్రభాకర్, పెండ్యాల లక్ష్మణ్, ఇనుముల వనమాల, కురుకు రజిత, కావటి కేతమ్మ, షర్ఫుద్దీన్,
డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కురుకు రంజిత్ దావుపటి వెంకన్న కొండ యాకయ్య పిడుగు రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్ ల సమస్యలు పరిష్కరించాలనీ పట్టణంలో ర్యాలీ..




- తాసిల్దార్ కు వినతి

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్, జూలై 14**
సమాజంలో మధ్యతరగతి జీవితాన్ని గడుపుతున్న ప్లంబర్, ఎలక్ట్రీషియన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని స్వయంకృషి ప్లంబర్ యూనియన్ అధ్యక్షులు మోరే రవి, ప్రధాన కార్యదర్శి జున్నుతుల శ్రీనివాస్, శుభజ్యోతి ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సంగెం వెంకటస్వామి, జున్నుతుల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్ లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ పట్టణంలో వేర్వేరుగా ర్యాలీ నిర్వహించి హుజురాబాద్ తహసిల్దార్ జక్కని నరేందర్ కు వినతి పత్రంలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ప్లంబర్, ఎలక్ట్రీషియన్ లు పని చేసుకుంటూ జీవిస్తున్న కార్మికులు పేదరికంలో ఉన్నారని వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని, సంఘ భవనంల కోసం ప్రభుత్వ స్థలం ఒక గుంట కేటాయించాలని అన్నారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకొని తమ కూలీ రేట్లను పెంచడం జరిగిందని, పెంచిన కూలి రేట్లు అమలయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం లేబర్ కార్డులను 60 ఏళ్ల నుండి 70 ఏళ్ల వరకు వర్తించేలా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బోధనలో నాణ్యతే లక్ష్యం-ఉపాధ్యాయులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

» వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద

**కరపత్రం ప్రతినిధి వరంగల్,జూలై 14**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద సూచించారు.జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను మంగళవారం జీహెచ్ఎస్ కరీంబాద్,జీహెచ్ఎస్ శంభునిపేట కేంద్రాల్లో ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్,బోధనా విధానాలు,విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల,కార్యాచరణ ఆధారిత బోధన,తరగతి గది నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.శిక్షణలు కేవలం హాజరుకే పరిమితం కాకుండా,తరగతి గదిలో స్పష్టమైన మార్పు తీసుకురావాలని సూచించారు.విద్యార్థుల అభ్యాస స్థాయికి అనుగుణంగా బోధన కొనసాగించాలని,ఖాన్ అకాడమీ,ఎల్ఐపీ,ఎఫ్ఎల్ఎన్,కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత బోధన,డిజిటల్ లెర్నింగ్,లైబ్రరీ కార్నర్స్ వంటి విద్యా కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల్లో ఆలోచనా శక్తి,విశ్లేషణాత్మక దృక్పథం,సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందేలా బోధన ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి.గణేష్,జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు,ఏఎంఓ ఉంద్రాతి సుజన్ తేజ,ఉల్లాస్ కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు,డీఆర్‌పీలు,సీఆర్‌పీలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆటలతోనే అభ్యాసానికి బాట



» కలెక్టర్ డా.సత్యశారద

**కరపత్రం ప్రతినిధి వరంగల్,జూలై 14**
చిన్నారులకు ఆటలు,పాటలు,కథల ద్వారా బోధన అందిస్తే నేర్చుకోవాలనే ఆసక్తి పెరిగి వారి సమగ్ర వికాసం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అన్నారు.మంగళవారం వరంగల్ నగరంలోని జీపీఎస్ కరీంబాద్ ప్రీ–ప్రైమరీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ బోధన అభ్యాస కార్యక్రమాలను పరిశీలించారు.ప్రీ–ప్రైమరీ తరగతుల్లో అమలు చేస్తున్న ప్లే వే మెథడ్,యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్,బోధన అభ్యాస సామగ్రి(టీఎల్ఎం)వినియోగం,చిన్నారుల భాగస్వామ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు.ఈ సందర్భంగా చిన్నారులతో మమేకమైన కలెక్టర్ వారితో కలిసి రైమ్స్ చెప్పిస్తూ ఉత్సాహపరిచారు.పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించేలా ఆనందదాయకమైన అభ్యాస వాతావరణం కల్పించాలని సూచించారు.ప్రతి ప్రీ–ప్రైమరీ పాఠశాలలో ప్లే వే మెథడ్,యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్,టీఎల్ఎం వినియోగాన్ని సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి.గణేష్,జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు,ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్,ఏఎంఓ ఉంద్రాతి సుజన్ తేజ,ప్రధానోపాధ్యాయులు జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్

జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి కేసులో లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌పై స్పెషల్ ఎన్ఐఏ కోర్టు నాన్–బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జులై 8వ తేదీన కోర్టు హాఫీజ్ సయీద్‌పై నాన్–బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా.. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పహల్గాం దాడిపై విచారణ జరుపుతున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) జులై 6వ తేదీన ఈ కేసుకు సంబంధించి స్పెషల్ ఎన్ఐఏ కోర్టులో అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేసింది.